

# నవభూమి

## తెలంగాణ అనుబంధం

15 ఫిబ్రవరి,2025 శనివారం పేజీలు:4

www.epaper.navabhoomi.in


# నాబార్డ్ స్టేట్ ఫోకస్ పేపర్ ఆవిష్కరణ సమావేశం

- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు




**హైదరాబాద్, ఫిబ్రవరి 15, నవభూమి ప్రతినిధి-** తెలంగాణ రాష్ట్రం వేగంగా అభివృద్ధి చెందుతుంది. ప్రతి వ్యక్తి తలసరి ఆదాయం 3.56 లక్షలు రికార్డు స్థాయిలో వరి ఉత్పత్తి జరుగుతుంది, భూగర్భ జల వనరులు పెరిగాయి హైదరాబాద్ పరిసరాల్లో పూల సాగును నాబార్డు ప్రోత్సహించాలి గత పది సంవత్సరాలు సైంటిఫిక్ సాగును నిర్లక్ష్యం చేశారు ఐకెపిల ద్వారా ఆర్గానిక్ సాగును ప్రోత్సహించాలి వ్యవసాయ పంపు సెట్లు క్రమంగా సోలార్ పవర్ పంపుసెట్లుగా మార్చేందుకు దృష్టి సారించాలి గ్రీన్ ఎనర్జీ రంగంలో తెలంగాణను లీడర్ గా నిలపాలి దేశంలో వేగంగా అభివృద్ధి చెందుతున్న రాష్ట్రాల్లో తెలంగాణ రాష్ట్రం ఒకటి. రాష్ట్ర స్థూల ఉత్పత్తి (%స్త్రంఇజూ%) 15.02 లక్షల కోట్లు, వృద్ధిరేటు 14.5%. రాష్ట్రంలో ప్రతి వ్యక్తి తలసరి ఆదాయం 3.56 లక్షలగా ఉందని తెలిపారు. అభివృద్ధి అనేది కేవలం సంఖ్యల ద్వారా మాత్రమే కాకుండా రైతులు, సూక్ష్మ , చిన్న, మధ్య తరహా పరిశ్రమలు గ్రామీణ ప్రాంతాలను ఏ విధంగా అభివృద్ధి పథంలోకి తీసుకు వెళు_న్నాం అనేదే మెరుగైన ప్రయాణం అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అభివర్ణించారు. ఈ ప్రయాణంలో నాబార్డ్ కీలక భాగస్వామిగా ఉందని రాబోయే రోజుల్లో మరింత ప్రోత్సాహం అందించాలని కోరారు. వ్యవసాయ రంగానికి రుణ సహాయం, రైతు ఉత్పత్తిదారుల సంస్థలను బలోపేతం చేయడం, గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేయాలని ఆదేశించారు. డిజిటల్ బ్యాంకింగ్ రంగాన్ని విస్తరించాలని కోరారు. నాబార్డ్ సహకారంతో రాష్ట్రంలో భూగర్భ జలాలు పెరిగి రైతులు అనేక పంటలు పండించే స్థాయికి చేరుకున్నారని, నీటి కొరత ఉన్న జిల్లాలను గుర్తించి నాబార్డ్ తన సహకారాన్ని మరింత విస్తరించాలని కోరారు. నీటిని ఆదా చేసే డ్రిప్పు, స్ప్రింక్లర్ల ద్వారా సాగు చేయడంతో వ్యవసాయ రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చే అవకాశం ఉందని తెలిపారు. విపరీతమైన ఎండ ఉన్నప్పటికీ ఇజ్రాయిల్ దేశంలో అద్భుతమైన వ్యవసాయ వృద్ధిని సాధించారని వివరించారు. ఎడిబుల్ ఆయిల్ దిగుమతులపై ఆధారపడకుండా ఉండడానికి మనదేశంలో లక్ష ఎకరాల్లో ఆయిల్ ఫామ్ సాగు లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. ఆయిల్ ఫామ్ సాగులో మలేషియా ప్రపంచంలోనే మొదటి స్థానంలో ఉందని తెలంగాణలోనూ ఆయిల్ ఫామ్ సాగును బలోపేతం చేయాలని కోరారు. మన రాష్ట్రం మామిడి, పసుపు, మిర్చి, చిరుధాన్యాలు వంటి విలువైన పంటలకు పేరుగాంచిన రాష్ట్రం. కోల్డ్ స్టోరేజీలు ఏర్పాటు చేసుకునేందుకు ప్రోత్సహించడం, అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా రైతులకు శిక్షణ ఇవ్వడం వంటి పనులు నాబార్డు చేపట్టాలని కోరారు. మహారాష్ట్ర లో ఆల్ ఫోన్స్ రకం మామిడిని సాగు చేస్తున్నారు. ఇది ఎగుమతిలో ఒక మోడల్ గా ఉన్నది. మహారాష్ట్ర తరహా భూమి, ఇతర వనరులు మన రాష్ట్రంలో ఉన్న నేపథ్యంలో ఆల్ ఫోన్స్ రకం మామిడి సాగుకు రైతులను ప్రోత్సహించాలని కోరారు. గత పది సంవత్సరాలపాటు పాలించిన వారు రాష్ట్రంలో సైంటిఫిక్ సాగును నిర్లక్ష్యం చేశారని తిరిగి ఆ రంగం వైపు వ్యవసాయ శాఖ, నాబార్డు అధికారులు దృష్టి సారించాలని కోరారు. గ్రీన్ హౌస్, పాలీ హౌస్, డ్రిప్, స్ప్రింక్లర్ ల ద్వారా పంటల సాగుకు ప్రోత్సాహం అందించాలన్నారు.

గ్రామీణ ప్రాంతాల్లో డిజిటల్ బ్యాంకింగ్, మొబైల్ క్రెడిట్ వ్యవస్థలను విస్తరించాలని, స్వయం సహాయక సంఘాలను బలోపేతం చేయాలని కోరారు. డిజిటల్ బ్యాంకింగ్ రంగంలో కెన్యా దేశం ఏం -పాస్ ద్వారా ఆత్మక మార్పు తెచ్చిందని ఉదహరించారు. సూక్ష్మ ,చిన్న, మధ్య తరహా పరిశ్రమలను ప్రోత్సహించడం ద్వారా లక్షల సంఖ్యలో ఉపాధి, రాష్ట్ర ఆర్థిక అభివృద్ధికి అవకాశం ఏర్పడుతుందని తెలిపారు. గ్రీన్ పవర్ ఉత్పత్తికి సహకారం అందించి సుస్థిరమైన అభివృద్ధి సాధనకు నాబార్డ్ ముందుకు రావాలని కోరారు. రాష్ట్రంలో 29 లక్షల వ్యవసాయ పంపు సెట్లు ప్రస్తుతం ఉచిత విద్యుత్తు పథకం ద్వారా కొనసాగుతున్నాయి, వీటిని క్రమంగా సోలార్ పంపుసెట్లు గా మార్చేందుకు ప్రయత్నం చేయాలని కోరారు. సోలార్ వైపు వెళ్లడం మూలంగా ఆర్థికంగా లాభం పొందడంమే కాదు, వాతావరణ కాలుష్యాన్ని పెద్ద సంఖ్యలో తగ్గించేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. గ్రీన్ పవర్ ఉత్పత్తిలో జర్మనీ ప్రపంచ లీడర్ గా ఉంది.. ఈ రంగంలో దేశంలో మన రాష్ట్రం లీడర్గా ఎదిగేందుకు నాబార్డు సహకారం అందించాలన్నారు. కొత్త విద్యుత్ పాలసీని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. స్వయం సహాయక సంఘాల ద్వారా 1000 మెగావాట్ల సోలార్ పవర్ ఉత్పత్తికి ఇంధన శాఖ అధికారులు ఒప్పందం కుదుర్చుకున్నట్టు తెలిపారు. స్వయం సహాయక సంఘాల మహిళలు పారిశ్రామిక వేత్తలుగా ఎదిగేందుకు ఆర్థిక చేయూతను అందించాలన్నారు. అటవీ హక్కుల చట్టం ద్వారా గిరిజన ప్రాంతాల్లో రైతులకు సాగు భూములు అందజేశాం, ఆ భూముల్లో పామాయిల్, అవకాడో, వెదురు వంటి పంటల సాగును ప్రోత్సహించండి.. ఫలితంగా అటవీ విస్తీర్ణంను కాపాడుకునే అవకాశం ఉంటుందని తెలిపారు.

# ఏసీబీకి చిక్కిన ఎలక్ట్రిసిటీ ఏడీఈ

- రెడ్ హ్యాండెడ్ గా పట్టుబడిన కె.సతీష్






**శేరిలింగంపల్లి-నవభూమి ప్రతినిధి, ఫిబ్రవరి 14:** లంచం తీసుకుంటూ విద్యుత్ శాఖ ఏడీఈ అవినీతి నిరోధక శాఖకు చిక్కాడు. విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ మంజూరీ కోసం లంచం డిమాండ్ చేసి రెండో విడత మొత్తం తీసుకుంటూ రెడ్ హ్యాండెడ్ గా దొరికిపోయాడు. పూర్తి వివరాలిలా ఉన్నాయి. టీజీఎస్పీడీసీఎల్ సైబర్ సిటీ సర్కిల్ పరిధిలోని గచ్చిబౌలి సబ్ డివిజన్ అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ గా కొట్టె సతీష్ విధులు నిర్వహిస్తున్నాడు. రెండు ట్రాన్స్ ఫార్మర్లు మంజూరు చేయడానికి కాంట్రాక్టర్ ఎం.శివకుమార్ రెడ్డి వద్ద లక్ష రూపాయలు డిమాండ్ చేశాడు. రూ.75 వేలకు ఒప్పందం కుదుర్చుకోగా ఈనెల 8వ తేదీన అడ్వాన్సుగా రూ.25 వేలు తీసుకున్నాడు. మిగతా రూ.50 వేలు ఇవ్వాలని ఏడీఈ డిమాండ్ చేయడంతో బాధితుడు అవినీతి నిరోధక శాఖ అధికారులను ఆశ్రయించాడు. శుక్రవారం మధ్యాహ్నం కార్యాలయంలో రూ.50 వేలు తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. ఏసీబీ హైదరాబాద్ సిటీ డిఎస్పి శ్రీధర్ ఆధ్వర్యంలో అధికారుల బృందం దాడి చేసి లంచం తీసుకున్న డబ్బును స్వాధీనం చేసుకున్నారు. ఏడీఈ సతీష్ ను అరెస్టు చేసి నాంపల్లిలోని ఏసీబీ స్పెషల్ కోర్టులో హాజరుపరచారు.

# ఆదాయ.. ఉపాధి వనరుగా పర్యాటకం

- సెమీ అర్బన్, రూరల్ జోన్లలో పర్యాటకానికి ప్రోత్సాహకాలు
- అటవీ, ఐటీ, టీజీఐఐసీ, మెడికల్, స్పోర్ట్స్ విభాగాలతో సమన్వయం చేసుకోవాలి
- పర్యాటక శాఖ సమీక్షలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



**హైదరాబాద్, ఫిబ్రవరి 15, నవభూమి ప్రతినిధి-** హైదరాబాద్: రాష్ట్రానికి ఆదాయం సమకూర్చడమే కాకుండా ఎక్కడికక్కడ యువతకు ఉపాధి కల్పించే వనరుగా పర్యాటక శాఖ ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. పర్యాటకులను ఆకర్షించే వనరులు మనకు ఎన్నో ఉన్నా, గతంలో ప్రచారంపైన శ్రద్ధ చూపకపోవడం.. వినూత్న పద్ధతిలో ఆలోచించకపోవడంతో ఈ రంగంలో ఆశించిన ప్రగతి కనిపించలేదన్నారు. తెలంగాణ ఘన చరిత్రను వర్తమానానికి అనుసంధానిస్తూ.. భవిష్యత్‌కు బాటలు వేసేలా పర్యాటక శాఖను తీర్చిదిద్దాలని సీఎం సూచించారు. పర్యాటక శాఖపై ఐసీసీసీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శుక్రవారం సమీక్ష నిర్వహించారు. సెమీ అర్బన్, గ్రామీణ ప్రాంతాల్లో పర్యాటక రంగంలో పెట్టుబడులు పెట్టే వారికి ప్రోత్సాహకాలు కల్పించాలని సీఎం తెలిపారు. నాగార్జున సాగర్ బ్యాక్ వాటర్‌లో బోట్ హౌస్ అందుబాటులో ఉంచాలని, డెస్టినేషన్ వెడ్డింగ్‌లకు తెలంగాణను వేదికగా మార్చాలని సీఎం సూచించారు. ఆలయాలు, పులుల అభయారణ్యాలకు పర్యాటకంలో ప్రత్యేక ప్రాధాన్యం ఉందని... ఆ దిశగా దృష్టిసారించి అవసరమైన చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. భద్రాచలం, సలేశ్వరం, రామప్ప వంటి ఆలయాలు, మల్లెల తీర్థం, బొగత జలపాతాలు, బౌద్ధ స్తూపాలు, జైన ఆలయాలు ఇలా ప్రతి ఒక్క పర్యాటక ప్రదేశంలో వసతులు మెరుగుపర్చడంతో పాటు సరైన ప్రచారం కల్పించాలని సీఎం అధికారులకు సూచించారు. భువనగిరి కోట రోప్ వే పనులపైనా సీఎం ఆరా తీశారు. భూ సేకరణలో కొంత జాప్యం జరిగిందని... ఇప్పుడు భూ సేకరణ పూర్తయినందున త్వరలో టెండర్లు పిలుస్తామని అధికారులకు సీఎంకు తెలియజేశారు. సాధ్యమైనంత త్వరగా భువనగిరి కోట రోప్ వే పనులకు టెండర్లు పిలవడంతో పాటు కోటపై ఉన్న చారిత్రక కట్టడాల పరిరక్షణకు అవసరమైన చర్యలు తీసుకోవాలని సీఎం ఆదేశించారు. పర్యాటక శాఖ పాలసీకి తుది రూపు ఇచ్చే సమయంలో అటవీ, ఐటీ, విద్యుత్, టీజీ ఐఐసీ, వైద్య, క్రీడల శాఖలతో సమన్వయం చేసుకోవాలని, ఒక శాఖ విధానాలు మరో శాఖ విధానాలకు ఆటంకంగా ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులకు తెలియజేశారు. అడ్వెంచర్ స్పోర్ట్స్‌కు పర్యాటక శాఖలో ప్రాధాన్యం ఇవ్వాలని సీఎం అన్నారు. వైద్య అవసరాలకు విదేశాల నుంచి వచ్చే వారికి ఎటువంటి ఇబ్బందులు లేకుండా పర్యాటకుల్లా వచ్చిపోయేలా అన్ని చర్యలు తీసుకోవాలని సీఎం ఆదేశించారు. పర్యాటక శాఖకు బడ్జెట్ కేటాయింపులు పెరిగేలా చూస్తామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. సమీక్షలో రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, రాష్ట్ర పర్యాటకాభివృద్ధి సంస్థ ఛైర్మన్ పటేల్ రమేశ్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు (మౌలిక వసతులు) శ్రీనివాసరాజు, ముఖ్యమంత్రి ప్రిన్సిపల్ సెక్రటరీలు వి.శేషాద్రి, చంద్రశేఖర్‌రెడ్డి, సీఎం సంయుక్త కార్యదర్శి సంగీత సత్యనారాయణ, పర్యాటక శాఖ కార్యదర్శి స్మితా సబర్వాల్, టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఎండీ ప్రకాశ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

**సహకార సంఘాల పదవీ కాలం పొడిగించిన సర్కార్**

తెలంగాణ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల (పీఏసీఎస్) పాలక వర్గ గడువును పొడిగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలోని మొత్తం 904 సహకార సంఘాలు కాలపరిమితితోపాటు 9 డీసీసీబీ ఛైర్మన్ల పదవి కాలాన్నీ మరో ఆరు నెలలు పొడిగిస్తూ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది. పాలక వర్గ పదవీ కాలానికి 6 నెలల ముందే ఎన్నికల ప్రక్రియ ప్రారంభమవుతోంది. కానీ ఫిబ్రవరి 15వ తేదీ సమీపానికి వచ్చినా.. ఇంత వరకు రాష్ట్ర సహకార సంఘాల రిజిస్ట్రార్ నుంచి ఎటువంటి ప్రకటన వెలువడలేదు. దీంతో సహకార సంఘాల కాలపరిమితిని మరో ఆరు నెలలు పొడిగించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.

మరోవైపు ఫిబ్రవరి 11వ తేదీన ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల పాలక వర్గాల పదవి కాలం పొడిగించాలంటూ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును డీసీసీబీ ఛైర్మన్లు కలిసి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు వినతి పత్రం సమర్పించారు. ఫిబ్రవరి 15వ తేదీతో తమ పదవి కాలం ముగియనుండగా.. ఇంత వరకు సహకార సంఘాల రిజిస్ట్రార్ ఎటువంటి నిర్ణయం తీసుకోలేదని చెప్పారు.

# దోరేపల్లి రవీందర్ ఇంటికి విచ్చేసిన మండలి వైస్ చైర్మన్ బండ ప్రకాష్

## ఆతిథ్యమిచ్చి సన్మానించిన మాజీ మునిసిపల్ చైర్మన్ దోరేపల్లి లక్ష్మి రవీందర్ దంపతులు



**జడ్చర్ల నవభూమి ప్రతినిధి :** తెలంగాణ రాష్ట్ర మండలి వైస్ చైర్మన్ బండ ప్రకాష్ ముదిరాజ్ శుక్రవారం జడ్చర్ల మున్సిపల్ మాజీ చైర్మన్ దోరేపల్లి లక్ష్మి రవీందర్ ఇంటికి విచ్చేశారు. ఈ సందర్భంగా ఎంపీకి సాదర స్వాగతం పలికిన లక్ష్మి రవీందర్ దంపతులు శాలువా, పూలమాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం లక్ష్మి రవీందర్ దంపతులతో కలిసి బండ ప్రకాష్ విందు ఆరగించారు. ఈ కార్యక్రమంలో స్థానిక పోలీసులు, దోరేపల్లి అభిమానులు పాల్గొన్నారు.

# సింగిల్ విండో చైర్మన్ల పదవీకాలం పొడిగించడం సంతోషకరం

## బాదేపల్లి సింగిల్ విండో చైర్మన్ పాలెం సుదర్శన్ గౌడ్, ఎంపీ మల్లురవికి కృతజ్ఞతలు తెలిపిన చైర్మన్‌లు




**జడ్చర్ల నవభూమి ప్రతినిధి :** ముందుగా అనుకున్నట్లే సింగిల్ విండో చైర్మన్ల పదవీకాలం పొడిగించడం పదవీకాలం మరో ఆరు నెలల పాటు పొడిగించడం ఎంతో సంతోషకరమని బాదేపల్లి సింగిల్ విండో చైర్మన్ పాలెం సుదర్శన్ గౌడ్ హర్షం వ్యక్తం చేశారు. డిసిసిబి చైర్మన్ మామిళ్ళపల్లి విష్ణువర్ధన్ రెడ్డి, తెలంగాణ మిగతా జిల్లాల డిసిసిబి చైర్మన్లు, నాగర్ కర్నూల్ పార్లమెంటు సభ్యులు డాక్టర్ మల్లు రవి సహకారంతో సింగిల్ విండో చైర్మన్ల పదవీకాలం పొడిగించడం జరిగిందని తెలిపారు

# సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించిన గిరిజన నాయకులు

## సేవాలాల్ 286 జయంతి వేడుకల్లో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు



**చేగుంట ఫిబ్రవరి 15 నవభూమి-** మెదక్ జిల్లా చేగుంట మండలంలోని అన్ని గ్రామాలలో ఉన్న గిరిజన వాసులు చేగుంట మండల కేంద్రమైన బస్టాండ్ నుండి గాంధీ చౌరస్తా వద్దకు భారీ ర్యాలీతో ఆటపాడలతో బోనాల ఊరేగింపుతో బంజారా వేషధారణలో మహిళలు నృత్యాలు చేస్తూ ఊరేగింపుగా గాంధీ చౌరస్తా వద్ద వచ్చి ఆరాధ్య దైవమైన సేవాలాల్ మహారాజ్ వారికి కులదైవంగా భావించే వారి కోసం కోరిన కోరికలు తీర్చే దేవునిగా పూజించుకుంటున్నామని తెలిపారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు భారీ సంఖ్యలో సేవలాల్ కార్యక్రమంలో పాల్గొన్నారు

# కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్రానికి తీవ్ర అన్యాయం

- 8 మంది ఎంపీలు ఇద్దరు మంత్రులు ఉన్న రాష్ట్రానికి ఒరిగిందేమీ లేదు
- వచ్చే రాష్ట్ర బడ్జెట్లో బసవేశ్వర సంగమేశ్వర ప్రాజెక్టులకు నిధులు కేటాయించాలి
- రైతులందరికీ రైతు రుణమాఫీ రైతు భరోసా ఇవ్వాలి
- అర్హులైన అందరికీ రేషన్ కార్డులు ఇవ్వాలి
- సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అతిమేల మాణిక్



**సంగారెడ్డి బ్యూరో నవభూమి:** కేంద్ర బడ్జెట్లో తెలంగాణ రాష్ట్రానికి తీరని అన్యాయం జరిగిందని, ఎనిమిది మంది ఎంపీలు ఇద్దరు కేంద్ర మంత్రులు ఉన్నా రాష్ట్రానికి ఒరిగిందేమీ లేదని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అతిమేల మాణిక్ అన్నారు ఈరోజు కల్హేర్ మండలానికి వచ్చిన సందర్భంగా సమావేశంలో అయన మాట్లాడుతూ కేంద్ర బడ్జెట్ 50 లక్షల 63 వేల కోట్ల తో ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ ప్రవేశపడితే ఏ ఒక్క విభజన హామీలు అమలకు నోచుకోలేదని అన్నారు రాష్ట్రం నుండి 8 మంది బీజేపీ ఎంపీలు ఇద్దరు కేంద్ర మంత్రులు ఉన్న రాష్ట్రానికి నిధులు తీసుకురావడంలో పూర్తిగా విఫలమైయారు అని అన్నారు. రాష్ట్రానికి న్యాయం జరిగేలా బడ్జెట్లో సవరణలు చేయాలని డిమాండ్ చేశారు. వచ్చే రాష్ట్ర బడ్జెట్లో నారాయణఖేడ్ అందోల్ జహీరాబాద్ సంగారెడ్డి ప్రజలకు ఉపయోగపడే బసవేశ్వర సంగమేశ్వర ప్రాజెక్టులకు నిధులు కేటాయించి పనులు ప్రారంభించాలని అన్నారు రైతు రుణమాఫీ కానీ రెండు లక్షల రుణమాఫీ చేయాలని అన్నారు రైతు భరోసా వెంటనే అర్హులైన రైతులందరికీ డబ్బులు వేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఆరు గ్యారంటీల అమలు నత్తనక్క నడుస్తుందని వాటిని పూర్తిస్థాయిలో అమలు చేయాలని అన్నారు రైతుల భూ సమస్యలను భూమాత చట్టంతో వెంటనే పరిష్కారం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు ఇందిరమ్మ ఇండ్లు రేషన్ కార్డులు పెన్షన్లు అరులైన వారందరికీ ఇవ్వాలని అన్నారు లేనిపక్షంలో ప్రజల సమీకరించి పోరాడతామని ప్రభుత్వం హెచ్చరించారు. ఈ సమావేశంలో సిపిఎం నాయకులు దత్తు బాబురావు శ్రీనివాస్ భూమయ్య మల్లేష్ సాయిబాబా తదితరులు పాల్గొన్నారు

# స్కూల్ గ్రాంట్, స్పోర్ట్స్ గ్రాంట్ నిధులతో పాఠశాలకు అవసరమైన వస్తువులు కొనుగోలు చేయాలి

- జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి
- కొనుగోలు చేసిన సామాగ్రి పాఠశాలలో అందుబాటులో ఉండాలి
- ప్రభుత్వం మంజూరు చేసిన నిధులు, కొనుగోలు చేసిన సామాగ్రి కి సంబంధించి రికార్డులు మెయింటైన్ చేయాలి
- విద్యాశాఖపై కలెక్టర్ సమీక్ష
- పోతిరెడ్డిపల్లి ఉన్నత పాఠశాలను ఆకస్మిక తనిఖీ నిర్వహించిన జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి
- ఇది పరీక్షల సమయం .కష్టపడి చదవాలి
- జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలి: విద్యార్థులకు సూచించిన కలెక్టర్





**సంగారెడ్డి బ్యూరో నవభూమి:** జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలకు ప్రభుత్వం కేటాయించిన స్కూల్ గ్రాంట్, స్పోర్ట్స్ గ్రాంట్, ఇతర నిధులను పాఠశాలల అవసరాలకి ఖర్చు చేయాలని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు విద్యాశాఖ అధికారులకు సూచించారు. జిల్లా కలెక్టర్ తన ఛాంబర్ లో జిల్లా విద్యాశాఖ అధికారి, సంరక్ష కోఆర్డినేటర్లు, డి సి ఈ బి కార్యదర్శి తో విద్యాశాఖ కార్యక్రమాలు పదోతరగతి వార్షిక పరీక్షలు పాఠశాలకు విడుదలైన నిధులు గురించి ప్రత్యేక సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ అధికారుల ఉద్దేశించి మాట్లాడారు. పాఠశాలలకు విడుదలైన నిధులను ప్రధానోపాధ్యాయులు పాఠశాలల అవసరాలకు ఖర్చు చేయాలని స్కూల్ గ్రాంటు, స్పోర్ట్స్ గ్రాంటు ఇతర నిధులను వెంటనే ఖర్చుచేసి కొనుగోలు చేసిన సామాగ్రి పాఠశాలల్లో అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టాలని ప్రభుత్వం మంజూరు చేసిన ప్రతి రూపాయికి సంబంధించి లెక్కలను రికార్డులను మెయింటైన్ చేయాలని అధికారులకు సూచించారు. సమీక్ష ముగిసిన అనంతరం కలెక్టర్ పోతిరెడ్డిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పదవతరగతి విద్యార్థుల ప్రత్యేక తరగతులను పరిశీలించి వారి ప్రతిభా సామర్థ్యాలను పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడారు. 10వ తరగతి జీవితంలో కీలకమైనదని పదవ తరగతిలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులు జీవితంలో ఉన్నత స్థాయికి ఎదిగే అవకాశం ఉంటుందన్నారు పదవ తరగతి పరీక్షలు సమయం దగ్గర పడుతున్నందున ప్రతిరోజు అన్ని సబ్జెక్టులు చదువుకునేలా వ్యక్తిగతంగా టైం టేబుల్ రూపొందించుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయుల తో మాట్లాడి పాఠశాలకు వచ్చిన నిధులు ఖర్చు వివరాలు అడిగి తెలుసుకున్నారు. పాఠశాల నిధుల ఖర్చు వివరాలు నివేదిక రూపంలో సమర్పించాలని ఆదేశించారు. జిల్లాలోని అన్ని పాఠశాలల ఉపాధ్యాయులు వెంటనే ఆయా పాఠశాలలకు మంజూరైన నిధులను వెంటనే ఖర్చు చేయాలని సూచించారు. పదవ తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులలో టైం టేబుల్ ప్రకారం స్నాక్స్ అందించాలని తగిన ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర్లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# పందిళ్ళపల్లిలో ఘనంగా గంగమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట

**చింతకాని, నవభూమి ,ఫిబ్రవరి 14:** మండల పరిధిలోని పందిళ్ళపల్లి మున్నేరు పరివాహ ప్రాంతం శ్రీ గంగా గౌరి సమేత రామలింగేశ్వర స్వామి ఆలయం వద్ద శుక్రవారం శ్రీ గంగమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం అత్యంత భక్తిశ్రద్ధలతో జరిగింది. మున్నేరు పరివాహ ప్రాంతం గంగమ్మ తల్లి నామస్మరణతో మార్మోగింది. వేద పండితులు బోర్ర వాసుదేవా చార్యులు సమక్షంలో ముందుగా యాగ కార్యక్రమం భక్తుల సమక్షంలో వేదమంత్రాల నడుమ అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. పూజాక్రతులను చింతకాయల నరేష్- శైలజ దంపతులు కొనసాగించారు. అనంతరం విగ్రహ దాత చింతకాని ప్రెస్ క్లబ్ అధ్యక్షులు లింగం రాంబాబు -స్వాతి దంపతులను వేద పండితులు ఆశీర్వదించారు.

## మహిళా రైతులకు అవగాహన సదస్సు సెగల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మొక్క జొన్నపై క్షేత్ర దినోత్సవాన్ని సెగల్ ఫౌండేషన్ హైటెక్ సీడ్ నిర్వహణ



**చేగుంటఫిబ్రవరి 14 నవభూమి-** మెదక్‌లోని చేగుంట మండలం రాంపూర్ గ్రామంలో మొక్కజొన్నపై క్షేత్ర దినోత్సవాన్ని సెహగల్ ఫౌండేషన్ హైటెక్ సీడ్ కంపెనీ వారు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 24 మంది మహిళా రైతులు పాల్గొన్నారు. ప్రోగ్రాం లీడ్ వాణి, రైతులకు వివిధ వ్యవసాయ మెరుగైన యాజమాన్య పద్ధతులపై అవగాహన కల్పించారు, వీటిలో బోదె పద్ధతిలో పంట సాగు, 60/20 సెం.మీ. అంతరం నిర్వహించడం మరియు అధిక దిగుబడిని సాధించడానికి చిట్కాలను వివరించారు. పంటకు కావలసిన సమగ్ర సూక్ష్మ పోషక నిర్వహణ , సమగ్ర తెగులు నిర్వహణ, సమగ్ర కలుపు నివారణ పద్ధతుల గురించి తెలియజేసారు.

మొక్కజొన్న సాగును కొనసాగించడంపై రైతులు ఆసక్తిని వ్యక్తం చేశారు, ఇది మరింత లాభదాయకమని మరియు మంచి మార్కెట్ ధరలను ఇస్తుందని గుర్తించారు. అదనంగా, ఫౌండేషన్ సిబ్బంది రైతుల ప్రశ్నలను పరిష్కరించారు. అసిస్టెంట్ ప్రోగ్రాం లీడ్ అవినాష్ మాట్లాడుతూ మెరుగైన యాజమాన్య పద్ధతులను పాటించడం వలన అధిక దిగుబడులను సాధించవచ్చని తెలియజేసారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన వారు ఫీల్డ్ అసిస్టెంట్స్ విజయ్, శ్రావణ్, బాబు

## డబుల్ లైన్‌గా అభివృద్ధి చేసే రోడ్డుకు శంకుస్థాపన



**వికారాబాద్ నవభూమి-** రూ. 30 కోట్లతో వికారాబాద్ నియోజకవర్గంలోని కోట్ పల్లి మండలం మోత్కుపల్లి నుండి వికారాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని తేజ ఫంక్షన్ హాల్ (అనంతగిరిపల్లి) వరకు సింగిల్ లైన్ నుండి డబుల్ లైన్ గా అభివృద్ధి చేసే %=డదీ% రోడ్డుకు ఈరోజు శంఖుస్థాపన చేసిన తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి, వికారాబాద్ నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ గడ్డం ప్రసాద్ కుమార్ గారు, చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర రెడ్డి

## ముస్లిం ఐక్య సంఘం ప్రత్యేక సమావేశం

**ఎర్రుపాలెం,నవభూమి,ఫిబ్రవరి 14:** ఎర్రుపాలెం మండల శాఖ ముస్లిం ఐక్య సంఘం ఆధ్వర్యంలో ఎర్రుపాలెం మస్జీద్ నందు మస్జీద్ అధ్యక్షులు జనాబ్ షేక్ ఇస్మాయిల్ అధ్యక్షతన మండల కమిటీ సమావేశం శుక్రవారం జరిగింది. ఈ సమావేశంలో ముస్లిం ఐక్య సంఘం తెలంగాణ 2025 నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ జరిగింది. ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సమావేశంలో అధిక సంఖ్యలో వివిధ గ్రామాల నుండి వచ్చిన ముస్లిం సోదరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మండల శాఖ కోశాధికారి జనాబ్ షేక్ నాగుల్ మీరా,సభ్యులు షేక్ మహబూబ్ సుభాని, షేక్ శభాష్, జానీ, బాజీ, షరీఫ్, మౌలాలి,శంషుద్దీన్,నౌషద్ అహ్మద్, ఖాజా మొహినుద్దీన్, మౌలాలి, జానీ, అష్రఫ్, షేక్ సమీర్, గ్రామ పెద్దలు, ముస్లిం సోదరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## దుర్గమ్మ పండుగ మన సంస్కృతి, సంప్రదాయాల ప్రతిబింబం: ఎమ్మెల్యే యశస్విని రెడ్డి






**రాయపర్తి ఫిబ్రవరి 14 (నవభూమి ):** రాయపర్తి మండలం మైలారం గ్రామంలో దుర్గమ్మ పండుగ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాలకుర్తి శాసనసభ్యురాలు శ్రీమతి యశస్విని రాజా రామ్మోహన్ రెడ్డి తన భర్తతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పాలకుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జి శ్రీమతి ఝాన్సీ రాజేందర్ రెడ్డి కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ. దుర్గమ్మ పండుగ వంటి ఉత్సవాలు మన సంస్కృతి, సంప్రదాయాల ప్రతిబింబమని, ఇవి సమాజంలో ఐక్యత, సౌభ్రాతృత్వాన్ని పెంపొందిస్తాయని తెలిపారు. అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, సస్యశ్యామలంగా ఉండాలని ఆకాంక్షించారు. అలాగే, గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, పల్లె ప్రగతి కార్యక్రమాల ద్వారా మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత ఇస్తున్నామని వివరించారు. ప్రజల సహకారంతో గ్రామాలను మరింత అభివృద్ధి పథంలో నడిపించవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు జాటో హమ్యా నాయక్ ,ఈదులకంటి రవీందర్ రెడ్డి, బిల్లాఉష సుధీర్ రెడ్డి, బిల్లా సుధీర్ రెడ్డి, కుంట రమేష్ ,గబ్బెట బాబు , వనజ రాణి శ్రీనివాస్ రెడ్డి మరియు మాజీ ప్రజాప్రతినిధులు, మండల నాయకులు, పార్టీ సీనియర్ నాయకులు, గ్రామస్తులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అమ్మవారి ఆలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజలు, హోమాలు భక్తులను ఆకట్టుకున్నాయి. పండుగ సందర్భంగా గ్రామంలో వివిధ సాంప్రదాయ కార్యక్రమాలు, సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహించారు

## కాంగ్రెస్ 6 గ్యారెంటీలు అమలు చేయాలని హైదరాబాద్‌లో సదస్సు

**ఆళ్లపల్లి ఫిబ్రవరి 14 నవభూమి:** రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఆరు గ్యారెంటీలని అమలు చేయాలని కోరుతూ సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో హైదరాబాదులో జరిగే సదస్సును జయప్రదం చేయాలని కోరుతూ, ప్రభుత్వం మాటలు చెప్పి ప్రజలను మోసగించి గద్దె ఎక్కిన తర్వాత ప్రజలకు చేసింది ఏమీ లేదని న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు గుగులోత్ రామచందర్ డిమాండ్ చేస్తున్నారు. 16న జరిగే హైదరాబాద్ లో సదస్సుకు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాంచందర్, గోగ్గోల పాపారావు తదితరులు పాల్గొన్నారు

## పేరుకే కల్లూరు ఏసిపి... కార్యాలయం మాత్రం సత్తుపల్లి

**కల్లూరు, నవభూమి, ఫిబ్రవరి 14:** కల్లూరు కేంద్రంగా రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేసేందుకు, ఉండాల్సిన నియమ నిబంధనలను సరిచూసుకొని, ఉన్నతాధికారులు పరిశీలించి ఆదేశించిన తర్వాత కల్లూరు రెవెన్యూ డివిజన్ గా ప్రకటించారు.

## అధ్యయనం చేసి ఓటు వేయండి

### ప్రచారంలో దూసుకుపోతున్న ఎమ్మెల్సీ అభ్యర్థి యాదగిరి శేఖర్ రావు















**జన్నారం,నవభూమి:-** కరీంనగర్,మెదక్, నిజాంబాద్,ఆదిలాబాద్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు వేసే పట్టభద్రుల కు ఎమ్మెల్సీ అభ్యర్థి యాదగిరి శేఖర్ రావు నేను చేసిన సేవలను అధ్యయనం చేసి ఓటు వేయాలని అభ్యర్థించారు 30 సంవత్సరాలుగా సేవలు చేస్తున్నానని ఓటు వేసే ప్రతి ఒక్కరూ చేసిన సేవలను గుర్తించి ఓటు వేయాలని అభ్యర్థించారు